క్లుప్తంగా

భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఏక్కాహం


ఏక్కాహం నిర్వహిస్తున్న భజన మండలి సభ్యులు

కాటారం : శ్రావణమాసాన్ని పురస్కరించుకొని స్థానిక గారెపల్లి భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం ఏక్కాహం కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి ఆదివారం వరకు 24 గంటల పాటు భక్తులు నిరంతరాయంగా భజన పాటలు పాడి స్వామి వారి నామస్మరణతో కొలిచారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపించారు. భజన మండలి సభ్యులను ఆలయ పునర్ నిర్మాణ కమిటీ సభ్యులు కొట్టె శ్రీహరి, తోట జనార్ధన్ సన్మానించారు. కార్యక్రమంలో భక్తాంజనేయ భజన మండలి అధ్యక్షుడు గౌరోజు శ్రీనివాస్, సభ్యులు సంతోష్, నాగేశ్వర్, రోషయ్య, సతీశ్, మల్లేశ్, చందు, శ్రావణ్, భక్తులు పాల్గొన్నారు.

ఉత్తమ కార్మికుడికి సన్మానం


మురళిని సన్మానిస్తున్న జాంబవ కుల సంఘం నాయకులు

భూపాలపల్లి రూరల్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న కొత్తగూడెంలో సింగరేణి సీఎండీ బలరాం నాయక్ చేతుల మీదుగా భూపాలపల్లిలోని సుభాష్‌కాలనీకి చెందిన మిద్దపాక మురళి సింగరేణి కార్మికుడు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు. ఆదివారం కాలనీకి చెందిన జాంబవకుల సంక్షేమ సంఘం నాయకులు, కార్మికుడు మురళి కుటుంబ సభ్యులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రతీ కార్మికుడు మురళీని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జాంబవకుల సంఘం నాయకులతో పాటు, స్థానికులు పాల్గొన్నారు.

మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా భద్రయ్య



చిట్యాల : మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిట్యాలకు చెందిన శనిగరపు భద్రయ్యను నియమించినట్లు ఎమ్మార్పీఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎంఈఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ బొడ్డు దయాకర్ ఆదివారం తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన నాయకులకు భద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు.

వేలాడుతున్న తీగలకు అడ్డుగా కర్ర



మొగుళ్లపల్లి : మండలంలోని ఎల్లారెడ్డిపల్లి శివారులో ఓ రైతు తన పంట చేనులో విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. దీంతో రైతు కర్ర సాయంతో తీగలను పైకి లేపాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వేలాడుతున్న తీగలను సరిచేయాలని రైతు కోరుతున్నాడు.

కుమ్మరి సంఘం మండల కమిటీ ఎన్నిక


అశోక్, అధ్యక్షుడు

కాటారం: మండల కుమ్మరి సంఘం నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలో మండల ఇన్‌చార్జ్ నాంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చెన్నూరి అశోక్, ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి రంజిత్, రవిశంకర్, ఎగుడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా దుబాసి సమ్మయ్య, కోశాధికారిగా ఉప్పుల సదానందం, సహాయ కార్యదర్శిగా నరేశ్, కార్యదర్శులుగా సంతోష్, ప్రచార కార్యదర్శిగా కొండపర్తి వినోద్‌కుమార్, సలహాదారులుగా ఇందారపు మల్లేశ్, సంపత్, తాళ్లపల్లి స్వామి, జనార్ధన్, వెంకటేశ్, రమేశ్, మండల యూత్ అధ్యక్షుడిగా విలాసాగరం రామ్ ఎన్నికయ్యారు. నూతన కమిటీని పలువురు అభినందించారు. కార్యక్రమంలో కుల పెద్దలు ఇస్తారి, రమేశ్, ఓదేలు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం.. జరభద్రం

- విద్యుత్ తీగలను సరి చేసుకోవాలి...
- సమస్యలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలి
- జాగ్రత్తలతోనే ప్రమాదాల నివారణ


సబ్‌స్టేషన్.

మొగుళ్లపల్లి : వర్షాకాలంలో విద్యుత్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. ముఖ్యంగా రైతన్నలు వానాకాలం పంటల సాగు కోసం చేనులో విద్యుత్ స్తంభాలు ఉన్న చోట యంత్రాలతో దుక్కి దున్నే క్రమంలో పొరపాటున స్తంభాలను తాకినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పంట చేలలోని విద్యుత్ మోటార్లకు అందించే విద్యుత్ తీగలు కింద వేలాడినట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించి తీగలను సరి చేసిన తర్వాతనే పంటల సాగుచేయాలని అధికారులు కోరుతున్నారు.

మోటార్లు బిగించే క్రమంలో

పంటలు సాగుచేసే ప్రతీ రైతు వేసవిలో మోటార్లను తీసేసి వర్షాలు పడే సమయంలో మళ్లీ విద్యుత్ మోటార్లను అమర్చే క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రైతులే మరమ్మతులు చేస్తూ ఉంటారు. దీంతో మోటార్లు కాలిపోయే ప్రమాదం ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. రైతులు సొంతంగా మరమ్మతులు చేసుకోవద్దని సూచించారు

పంటల రక్షణకు విద్యుత్‌ను వాడొద్దు

పంటలు చేతికొచ్చే సమయంలో కొంతమంది రైతులు పంట చుట్టూ ఇనుప కంచెనె ఏర్పాటు చేసి దానిని విద్యుత్‌కు అనుసంధానం చేస్తారు. దీంతో జంతువుల బారి నుంచి పంటలు కాపాడుకోవచ్చు. కానీ అది చాలా ప్రమాదం, ఇదే సమయంలో రైతులు ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. ప్రతీ రైతు పంట చేనులో విద్యుత్ జాగ్రత్తలు పాటిస్తూ పంటలు పండించాలి.

జాగ్రత్తలు తప్పనిసరి..

- వర్షాలు పడేటప్పుడు స్టే వైర్, విద్యుత్ లైన్ల కింద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలబడొద్దు..
- వీలైనంత వరకు విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలి.
- రోడ్డు మీదగానీ, నీటిలో కానీ విద్యుత్ తీగ పడిఉన్నట్లు గుర్తిస్తే తీగను తొక్కకూడదు. వాటి మీద నుంచి వాహనాలు నడపకూడదు.
- చెట్ల కొమ్మలు, వాహనాలు, భవనాలపై తెగిపడ్డ తీగలు ఉన్నట్లయితే వాటిపై అప్రమత్తంగా ఉండాలి.
- విద్యుత్ తీగ తెగిపడినట్లుగా గుర్తిస్తే వెంటనే మీ సమీప విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాలి.

అవగాహన కల్పించాలి..



పంట పొలాల్లో విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి. వర్షాకాలంలో విద్యుత్‌తో ఇబ్బందులు పడుతున్నాం. రైతులు వినియోగించే మోటార్లు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించి రైతులను అప్రమత్తం చేయాలి. లేకుంటే రైతులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది.

\- సురేందర్ రైతు

అధికారులను సంప్రదించాలి..

రైతులు వర్షాకాలం నేపథ్యంలో సొంతంగా మరమ్మతులు చేపట్టకుండా సంబంధిత విద్యుత్ అధికారులను సంప్రదించాలి. లేనిచో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రైతులు చిన్నపాటి పొరపాటు కూడా చేయొద్దు.

\- వెంకట్‌సంజయ్, విద్యుత్ ఇన్‌చార్జ్ ఏఈ, మొగుళ్లపల్లి

క్యాజువల్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలి


ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న జెన్‌కో కార్మికులు

భూపాలపల్లి రూరల్ : గణపురం మండలం చెల్పూర్‌లోని కేటీపీపీ జెన్‌కోలో క్యాజువల్ కార్మికులుగా పనిచేస్తున్న తమను ఆర్టిజన్లుగా గుర్తించాలని ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో కార్మికులు ఎమ్మెల్యే సత్యనారాయణరావుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ జెన్‌కోలో 60 మంది పదేళ్లుగా క్యాజువల్ కార్మికులుగా పనిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే స్పందించి మాట్లాడుతూ మీ అందరి సమస్యను నేను పూర్తిగా అర్థం చేసుకున్నానని, మీరు పదేళ్లుగా అహర్నిశలు కష్టపడి పని చేస్తూ జెన్‌కోకు ముఖ్యమైన భాగస్వాములయ్యారన్నారు. ఈ విషయాన్ని నేను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని, అలాగే జెన్‌కో యాజమాన్యంతో కూడా మాట్లాడి న్యాయం చేసే ధంగా చేస్తానని హామీ ఇచ్చారు.

రాధాకృష్ణ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

భూపాలపల్లి పట్టణం కేంద్రంలోని క్రిష్ణకాలనీలో ఆదివారం ఉదయం రాధాకృష్ణ ఆలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అవసరమైన సౌకర్యాల కల్పనకు నా వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్, పార్టీ నాయకులు అప్పం కిషన్, బట్టు కరుణాకర్, తోట రంజిత్ తదితర నాయకులు పాల్గొన్నారు..

ప్రమాదకరంగా ఎండిన చెట్లు


రేగొండ-జాకారం ప్రధాన రహదారి పక్కన ఎండిన చెట్టు


జగ్గయ్యపేట శివారులో ఎండిన చెట్టు

రేగొండ : రోడ్లకిరువైపులా ఎండిపోయిన భారీ వృక్షాలు ఎప్పుడు కూలిపోయి ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రేగొండ-జాకారం ప్రధాన రహదారి పక్కన ఎండిపోయిన చెట్టు ప్రమాదకరంగా ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆ చెట్టు ఎప్పుడు కూలుతుందోనని ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ దారిలో ఇటీవల జగ్గయ్యపేట శివారులో రాత్రివేళల్లో వృక్షాలు విరిగిపడిన ఘటనలు ఉన్నాయి. ఇటీవల మల్లంపల్లి వద్ద బ్రిడ్జి కూలడంతో ఆ దారి గుండా వెళ్లాల్సిన వాహనాలను ఈ దారి గుండానే మళ్లించారు. రేగొండ-జాకారం రహదారి డబుల్ రోడ్డు కావడంతో భారీ వాహనాలు ఎదురైనప్పుడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ఎండిన చెట్లను తొలగించాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

పశువులను రోడ్లపై వదిలితే చర్యలు

- ఎస్సై పవన్‌కుమార్


పశువుల యజమానికి నోటీస్ అందజేస్తున్న కానిస్టేబుల్

కాళేశ్వరం : పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని మహదేవపూర్ ఎస్సై పవన్‌కుమార్ ఆదివారం ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు. పశువుల యజమానులు తమ పశువులను వదలడంతో రాత్రి వేళలో రోడ్లపై పడుకోవడం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. భారీ వాహనాల రాకపోకలతో పశువులు మృతి చెంది నష్టంవాటిల్లే అవకాశాలు ఉన్నాయని అన్నారు. దీంతో పశువుల యజమానులకు నోటీసులు ఇచ్చామని అన్నారు. పశువులు రోడ్లపై రాకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని లేదంటే గ్రామపంచాయతీ, పోలీస్ సమన్వయంతో యజమానులకు జరిమానా విధించి, పశువులను గోశాలకు తరలిస్తామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


బాధిత కుటుంబ సభ్యులకు బియ్యం అందజేస్తున్న బీసీ జేఏసీ సభ్యులు


గోవిందరావుపేట : మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి సీతక్క, అశోక్

మల్హర్ : మండలంలో తాడిచర్ల గ్రామానికి చెందిన రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం దశదిన కార్యక్రమానికి తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఇన్‌చార్జ్ రవిపటేల్ హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేశారు. పరామర్శించిన వారిలో గ్రామ బీసీ పొలిటికల్ జేఏసీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేనం సంతోష్, అంతటి శివ, రొడ్డ వంశీ, దాసరపు వంశీ, శివాజీ, కుమార్, వర్ధన్, అరుణ్, నర్సింగ్ తదితరులు ఉన్నారు.

చిట్యాల : మండల కేంద్రానికి చెందిన బుర్ర రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను కాకతీయ యూనివర్సిటీ బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం నాయకులు కోరపల్లి రాజేష్ పరామర్శించి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు గుండెపురెడ్డి రాజిరెడ్డి, పాలకుర్తి రాజు, మహేష్, ఓంకార్ ఉన్నారు.

గోవిందరావుపేట : ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదివారం పరామర్శించి, వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. మండల పరిధిలోని చల్వాయి గ్రామానికి చెందిన గుంట చిన్నన్న, పస్రా గ్రామానికి చెందిన కొంగర సదయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను మంత్రి సీతక్క, అశోక్ పరామర్శించి రూ. 5 వేలు అందజేసి, బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి వెంట ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, రేగ కళ్యాణి, పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, పన్నాల ఎల్లారెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఇస్సార్ ఖాన్, మద్దాలి నాగమణి, జెట్టి సోమయ్య, నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి 'ప్రియ నేస్తం' అండ

ములుగు రూరల్: బాధిత కుటుంబానికి ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని వ్యవస్థాపక అధ్యక్షుడు పింగళి నాగరాజు అన్నారు. మండలంలోని జంగాలపల్లికి చెందిన సతీష్ జ్వరంతో బాధపడుతూ ఈనెల 12న మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆదివారం సీనియర్ జర్నలిస్టు కూనూరు మహేందర్‌తో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గతంలో సతీష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు కోల్పోగా ట్రస్ట్ తరఫున ఆయనకు ఉచితంగా కృత్రిమ కాలును అమర్చి మనోధైర్యాన్ని ఇచ్చామన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో సతీష్ కుమారుడు ,కుమార్తెకు హాస్టల్‌తో కూడిన విద్యను అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

గ్రామ దేవతలకు బోనాలు


కాటారం : బోనాలతో తరలివెళ్తున్న మహిళలు

కాటారం : మండలంలోని కాటారం గ్రామ పరిధిలోని ఎస్సీ కాలనీవాసులు పోచమ్మ, మారెమ్మలకు బోనాలు సమర్పించారు. డప్పుచప్పుళ్ల మధ్య మహిళలు బోనాలు ఎత్తి గ్రామశివారులోని పోచమ్మ ఆలయం వద్దకు తరలివెళ్లారు. బోనం చెల్లించి మొక్కులు సమర్పించారు. శివసత్తులు పూనకాలతో ఆడిపాడారు. శ్రావణమాసం చివరి ఆదివారం మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని కాలనీవాసులు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

మైసమ్మకు మొక్కులు

వాజేడు : మండల పరిధిలోని కాచారం వద్ద ఉన్న మైసమ్మ తల్లికి ఆదివారం భక్తులు మొక్కులు చెల్లించారు. వ్యవసాయ భూముల మధ్యలో ఉన్న మైసమ్మ తల్లికి భక్తులు మొక్కులు చెల్లించి తమ పంటలను చల్లగా చూడాలని, దిగుబడులు వచ్చేలా చేయాలని వేడుకున్నారు.

సెల్‌ఫోన్ అందజేత


సెల్‌ఫోన్‌ను అందిస్తున్న ఎస్సై శ్రావణ్‌కుమార్

చిట్యాల : మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన ఉడుత మోహన్ కొన్ని నెలల క్రితం సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆదేశాల మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కానిస్టేబుల్ లాల్ సింగ్ సెల్‌ఫోన్ హైదరాబాద్‌కి చెందిన వ్యక్తి వద్ద గుర్తించారు. వెంటనే అతని నుంచి స్వాధీనం చేసుకుని బాధితుడు మోహన్‌కు ఎస్సై ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం సూరారం అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపైన పోలీసులు దాడి చేశారు. ఆదివారం అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు మహదేవపూర్ ఎస్సై పవన్‌కుమార్ తన సిబ్బందితో దాడి చేశారు. ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుపడ్డారు. వారి వద్ద నుంచి రూ.4,430 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

రేగొండ : మండలంలోని కొడవటంచ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో లింగాల క్రాస్‌వద్ద ఉన్న భారతి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 1998–99 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను సన్మానించారు. ఉపాధ్యాయులు కృష్ణప్రసాద్, మల్లికార్జునరావు, నాగేశ్వరరావు, ప్రసన్నతరావు, రత్నకుమార్, శంకర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

వెంకటాపురం(కె): మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యంపై ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బొగ్గుల శ్రీను శనివారం సాయంత్రం నుంచి ఇంటికి రాలేదని తెలిపారు. కుటుంబ సభ్యులు శ్రీను కోసం గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ లభించలేదని తెలిపారు. కుటుంబ సభ్యులు నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా శ్రీను కుటుంబ సభ్యులు శ్రీను కోసం వెతుకుతుండగా మండల కేంద్రంలోని కంకలవాగు బ్రిడ్జి సమీపంలో చెప్పులు, సెల్‌ఫోన్ కనిపించినట్లు తెలిపారు.

కొడుకును కోల్పోయిన తల్లికి అండగా సీపీఎం

- పార్టీ కార్యాలయంలో ఆశ్రయం


అనసూయమ్మకు ఆర్థికసాయం అందజేస్తున్న సీపీఎం నాయకులు

గోవిందరావుపేట : వృద్ధాప్యంలో తల్లిని కంటికి రెప్పలా కాపాడాల్సిన కొడుకు చిన్న వయసులోనే మృతి చెందడంతో ఆ తల్లికి సీపీఎం అండగా నిలిచింది. పార్టీ కార్యాలయం పది రోజుల పాటు ఆశ్రయం ఇచ్చి అక్కున చేర్చుకుంది. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పస్రా గ్రామానికి చెందిన సలేంద్ర శ్రీనివాస్ మృతి చెందగా అతని తల్లి అనసూయమ్మకు దశదినకర్మ కార్యక్రమాలకు సీపీఎం మండల కమిటీ రూ. 5 వేల ఆర్థికసాయం బీరెడ్డి సాంబశివ అందించారు. పరామర్శించిన వారిలో పార్టీ మండల కమిటీ కార్యదర్శి సోమ మల్లారెడ్డి, పాదిళ్ల చిట్టిబాబు, తుమ్మల వెంకట్‌రెడ్డి, గొంది రాజేష్, అంబాల మురళి, పంజాల శ్రీనివాస్, కడారి నాగరాజు, మంచాల కవిత, శ్రీరామోజు, సువర్ణ, కందుల రాజేశ్వరీ తదితరులు ఉన్నారు.

సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతులు


రోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న రైతులు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని మంగపేట గోదావరి లంకల్లోకి వెళ్లే రహదారి మరమ్మతులను రైతులు తమ సొంత ఖర్చులతో చేయించుకున్నారు. ఆదివారం రైతులు అందరు కలిసి డబ్బులు జమ చేసుకొని ట్రాక్టర్ల సాయంతో రోడ్డుపై మొరం పోయించి మరమ్మతులు చేపట్టారు. ఈ రోడ్డుకు మరమ్మతులు చేయించాలని మండల అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా వారు పట్టించుకోవటం లేదని వాపోయారు. ఈ రోడ్డుపై గోదావరి లంకల్లో వ్యవసాయం చేసేందుకు రైతులు, కూలీలు ఈ మార్గం ద్వారానే రాకపోకలు సాగిస్తుంటారు. కాగా రోడ్డు గుంతలమయంగా మారి నడిచేందుకు వీలు లేకపోవటంతో రైతులందరూ కలిసి రోడ్డుకు మరమ్మతులు చేయించుకున్నారు.

వాహనాల తనిఖీ



వాజేడు : మండల పరిధిలోని కొంగాల క్రాస్ వద్ద జాతీయ రహదారిపై ఎస్సై జక్కుల సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం వాహన తనిఖీలు నిర్వహించారు. జాతీయ రహదారిపై వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు అందులోనూ బ్యాగులను కూడా సోదా చేశారు.

గణపతి నవరాత్రి ఉత్సవాల కమిటీ ఎన్నిక

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని రా మాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నూతన గణపతి కమిటీని రామాలయం చైర్మన్ అలువాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈనెల 27 నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. గణపతి కమిటీ అధ్యక్షుడిగా కోట రాహుల్, కోశాధికారిగా వెలకంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుండ్ల శివసాయి, దాసరి కృష్ణ, ఉపాధ్యక్షులుగా చింతకుంట్ల సిసింద్రీ, బాల్య రాజేష్, అందె నీరజ్, ప్రచార కార్యదర్శులుగా తాళ్లపెల్లి ధనుష్, చల్లా పవన్ కల్యాణ్, మరో 11 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాళ్లపెల్లి నరేందర్, బాల్య ప్రసాద్, పెండ్యాల సంతోష్, కోట శ్రీనివాస్, గడ్డం మహేష్, ధన్నపునేని కిరణ్, తదితరులు పాల్గొన్నారు.